ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 13 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5



## హనుమాన్ ఆలయాల్లో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

2



# అరవింద్ పెద్ద రాబందు



నిజామాబాద్ జిల్లాకు పట్టిన శని, అవినీతి గని
అబద్దాలకు అరవింద్ నిలువెత్తు అద్దం
బీజేపీ జోకర్, పొలిటికల్ బ్రోకర్
పదవుల కోసం రంగులు మార్చే ఊసరవెల్లి
ఎంపీగా జిల్లా అభివృద్ధికి నయాపైస తెచ్చావా?
పసుపు బోర్డు ఎక్కడుందో చెప్పాలి
అరవింద్ రైతు ద్రోహి
ధర్మపురి కుటుంబమే పెద్ద యమపురి
తెలంగాణ ఉద్యమంలో అరవింద్ కుటుంబం ఎక్కడుంది?
కాంగ్రెస్ పల్లకి మోస్తున్న బీజేపీ
రేవంత్ రెడ్డి మౌత్ స్పీకర్ గా అరవింద్
కేసీఆర్ ఫ్యామిలీని విమర్శించే స్థాయా నీది?
కేసీఆర్ ది ఉద్యమ కుటుంబం
అరవింద్ ది అవినీతి ఫ్యామిలీ
కేసీఆర్, కేటీఆర్, కవిత కాలిగోటికి సరిపోరు
హెచ్ సీ యూ భూముల వ్యవహారంలో బీజేపీ ఎంపీ పాత్రపై విచారణ జరపాలి
కేసీఆర్ ఫ్యామిలీ జోలికొస్తే నాలుక చీరేస్తాం
కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ సోయి లేని పార్టీలు
ఒక్క బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ఇంటి పార్టీ
బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కౌంటర్

2

### షబ్బీర్ అలీ కృషితోనే దోమకొండకు

# 50 పడకల ఆసుపత్రి మంజూరు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) షబ్బీర్ అలీ కృషితోనే దోమకొండ మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, సీనియర్ నాయకుడు తీగల తిరుమల్ గౌడ్, సీతారాం మధుసూదన్ , కదిరి గోపాల్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఖలీమ్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితోనే దోమకొండ లోని 30 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలుగా మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఆరోగ్య రాష్ట్ర శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సూచనల మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. షబ్బీర్ అలీ అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజా సమస్యలపై ఎప్పుడూ మాట్లాడేవాడని వివరించారు. గతంలో విద్యుత్తు. మైనార్టీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 2008లో దోమకొండలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి భూమి పూజ నిర్వహించిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు వివరించారు. అలాగే 2010లో 30 పడకల ఆసుపత్రిని అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దానం నాగేందర్. మంత్రి సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ..మిగతా 2లో

### పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల

# బాధ్యతగా వ్యవహరించాలి



కేసుల నమోదు, రికార్డుల నవీకరణ సక్రమంగా నిర్వహించాలి.
పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు.
ఎల్లారెడ్డి, తాడ్వాయి పోలీస్ స్టేషన్లు ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 12. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, తాడ్వాయి పోలీస్ స్టేషన్లు ను జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర, ఐపిఎస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీకి ఎల్లారెడ్డి డీఎస్పీ, సిఐ యస్ఐలు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో పిర్యాదుదారులతో ప్రవర్తించవలసిన తీరును సిబ్బందితో మాట్లాడి వివరించారు. బాధితుల పట్ల, ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు సమీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. నేరాల నియంత్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ, అనుమానితులను పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు. ముఖ్యముగా శనివారం ఎల్లారెడ్డి లో హనుమాన్ జయంతి ర్యాలీ ఉండడముతో ర్యాలీ నిర్వహించు రూట్ గురించి తెలుసుకొని తగు సూచనలు చేసినారు. పోలీస్ స్టేషన్ నందలి సి సి కేమెరాలను పరిశీలించి ఇంకా ఎక్కువ మొత్తం లో కేమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్ , సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి ఎస్సై మహేష్, తాడ్వాయి ఎఎస్సై కొండల్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయాల్లో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి ఏప్రిల్ 12** హనుమాన్ జయంతి సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ పట్టణంలో గల హనుమాన్ ఆలయాల్లో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమాన్ అంటే బలం, అనుగ్రహం ,నిజాయితీ అని వివిధ గ్రామాల్లో హనుమాన్ మాల ధరించిన స్వాములు పాదయాత్రగా మండుటెండలో కొండగట్టు వరకు వెళ్తున్నారు అని వారు జాగ్రత్తగా వెళ్లాలని ఎమ్మెల్యే అన్నారు హనుమాన్ ఆలయం లేని గ్రామం లేదని గ్రామాలకు హనుమాన్ రక్షా అని నమ్ముతారని ప్రతి ఒక్క ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం గొప్ప విశేషమని ఎమ్మెల్యే అన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, సర్వ సమాజ అధ్యక్షుడు కొట్టాల సుమన్, జాకీర్ధర్ శీను తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ కృషితోనే దోమకొండకు 50 పడకల ఆసుపత్రి మంజూరు

మొదటి పేజీ తరువాయి...

ప్రారంభింప చేశారని వివరించారు. ప్రస్తుతం రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరి షబ్బీర్ అలీ 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చి ప్రభుత్వ జీవోను తెప్పించాడని కాంగ్రెస్ నాయకులు వివరించారు. షబ్బీర్ అలీ ఎప్పటికీ శాశ్వత పథకాలపై దృష్టి సారిస్తారు అని వివరించారు. ప్రస్తుతం 50 పడకల ఆసుపత్రిగా మార్చడంతో దోమకొండకు అదనంగా 14 పోస్టులు కొత్తగా మంజూరు కానున్నట్లు వివరించారు. 30 పడకల ఆసుపత్రి ఉండగా 14 మంది డాక్టర్లు పనిచేస్తుండగా. 50 పడకల ఆసుపత్రిలో 22 మంది డాక్టర్లు పనిచేయాల్సి ఉంటుందని జీవోలో పేర్కొన్నట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు. దోమకొండ మండల తో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో ప్రభుత్వ వైద్యం అందక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని పలుసార్లు షబ్బీర్ అలీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మంజూరు తెప్పించారని ఆయన వివరించారు. భవిష్యత్తులో 100 పడకల ఆసుపత్రిగా దిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దోమకొండ, బిక్కనూరు, మాచారెడ్డి, బిబిపేట్, పాల్వంచ మండలాల ప్రజలకు ఈ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవచ్చని సూచించారు. దోమకొండ పాత తాలూకా పరిధిలోని గ్రామాల ప్రజల తరఫున ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 15న కామారెడ్డికి మంత్రి జూపల్లి రాక

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 12.** కామారెడ్డి జిల్లాలలో ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు ఈ నెల 15న కామారెడ్డికి వస్తున్నట్లు మంత్రి సెక్రటరీ హైదరాబాద్ నుండి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమ వివరాలు 15 నా మంగళవారం ఉదయం 10:20 కు కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరాలు, మార్కెటింగ్, ఆరోగ్యం, వీటితోపాటు కుటుంబ సంక్షేమం, గ్రామీణ సమావేశానికి హాజరవుతారనీ ప్రకటనలో పేర్కొన్నారు.

# అరవింద్ పెద్ద రాబంధు



**ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి ఏప్రిల్12:** నిజామాబాద్ ఎంపీ అరవింద్ పెద్ద రాబంధు అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. అరవింద్ నిజామాబాద్ జిల్లాకు పట్టిన శని అని , పెద్ద అవినీతి గని అని ఆయన శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. అబద్దాలకు అరవింద్ నిలువెత్తు అద్దమని బీజేపీ జోకర్, పొలిటికల్ బ్రోకర్ అని, పదవుల కోసం రంగులు మార్చే ఊసరవెల్లి అని ఆయన అన్నారు. ఎంపీగా నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి నయాపైస తెచ్చావా? అని నిలదీశారు. పసుపు బోర్డు ఎక్కడుందో చెప్పాలని, నేమ్ ప్లేట్ నిజామాబాద్ లో, పసుపు బోర్డు ఆఫీస్ ఢిల్లీలో ఉందని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. అరవింద్ రైతు ద్రోహి అని, ధర్మపురి కుటుంబమే పెద్ద యమపురి అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అరవింద్ కుటుంబం ఎక్కడుంది?. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి డబ్బులు దండుకుంటూ సీమాంధ్రుల పంచన చేరి తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోయిన చరిత్ర డీఎస్ కుటుంబాని దన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మౌత్ స్పీకర్ గా మారిన అరవింద్ పదేపదే కేసీఆర్ ఫార్మ్ హౌస్ గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. అరవింద్ కు దుబాయిలో అసాంఘిక కార్యకలాపాలకు నెలవైన ఒక గెస్ట్ హౌస్ ఉన్న విషయాన్ని మర్చి పోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఒక్క రోజయినా బీజేపీ నాయకులు పోరాడారా? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ ఫ్యామిలీని విమర్శించే స్థాయా నీది?. కేసీఆర్ ది ఉద్యమ కుటుంబం. అరవింద్ ది అవినీతి ఫ్యామిలీ. కేసీఆర్, కేటీఆర్, కవిత కాలిగోటికి సరిపోరు. కేసీఆర్ ను తెలంగాణ తెచ్చిన మనిషి అని కూడా చూడకుండా, ఆయన వయసుకు గౌరవం ఇవ్వకుండా బీజేపీ నేతలు అసభ్యంగా మాట్లాడుతున్నారు. గల్లీ లీడర్ల కన్నా అధ్వాన్నంగా తప్పుడు కూతలు కూస్తున్నారు. ఎంపీ అరవింద్ గడ్డి తింటున్నాడా?, అన్నం తింటున్నాడా?. కేసీఆర్ ఫ్యామిలీపై ఎందుకు విషం కక్కుతున్నావు ? తెలంగాణ తెచ్చినందుకా ?తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి చేసినందుకు కేసీఆర్ ను తిడుతున్నావా? కేసీఆర్ మీద భాష ఇలాగే కొనసాగితే నిజామాబాద్ జిల్లా ప్రజలే అరవింద్ నాలుక చీరేస్తారు. అరవింద్ వి లంగా లఫంగి ,బట్టెబాజ్ మాటలు కావా?. బీజేపీ నేతలు అసభ్య పదజాలంతో ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు. తిట్లతో ప్రజల దృష్టి ని మళ్ళించ లేరన్నారు. హెచ్ సీ యూ భూముల వ్యవహారంలో బీజేపీ ఎంపీ పాత్రపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పల్లకి మోస్తున్న బీజేపీ ఎంపీ లు ఒక్కనాడైనా తెలంగాణ కోసం ఢిల్లీలో గళమెత్త లేదన్నారు. రైతు బంధు ఇవ్వనందుకు, రుణమాఫీ పూర్తి చేయనందుకు, హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చినప్పుడు,నీళ్లయ్యకుండా పంటలు ఎండిబెట్టినప్పుడు, యూనివర్సిటీ అటవీ భూములను విధ్వంసం చేసినప్పుడు స్పందించని రాష్ట్ర బీజేపీ నేతలు ప్రజాపాలన పేరుతో జరుగుతున్న ఆటవిక పాలనపైన, ఏ ఒక్క సమస్యపైన నిలదీయకపోగా రేవంత్ రెడ్డికి ఆప్త మిత్రుల్లా వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ ఎంబీ స్వాధీనం చేసుకున్నప్పుడు, బడ్జెట్లో తెలంగాణకు రూపాయి ఇవ్వకుండా మొండి చేయి చూపినప్పుడు ఎనిమిది బీజేపీ ఎంపీలు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ బీజేపీ రెండు జాతీయ పార్టీలు తెలంగాణ వ్యతిరేకులేనని, ఆ పార్టీలకు తెలంగాణ సోయి లేదని ఆయన అన్నారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణకు, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ఎల్లారెడ్డి ఏప్రిల్- 12 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీకి డీఎస్పీ శ్రీనివాస్ రావు, సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్ పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన రిసెప్షనను సందర్శించి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల వివరాలను ఆరా తీసి త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే





స్పందించాలని సూచించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే చోట కారణాలు గుర్తించి, ప్రమాదాలు చోటుచేసు కోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసులు, సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్ ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఉన్నారు.



## బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

### ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి

**ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి ఏప్రిల్ 12**

1)ఆర్మూర్ పట్టణం సైదాబద్ వాస్తవ్యులు %హీూ% అబ్దుల్ ముక్తదీర్ కి 18,000 రూపాయలు

2) ఆర్మూర్ పట్టణం హుస్నాబాద్ వాస్తవ్యులు భాజన్న కి

60,000 వేల రూపాయలు,అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్%శ్రీ% లో సర్జరీ చేయించుకున్నారు....కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి విన్నవించడంతో వారు స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారి వారి కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్వయానా అందజేసిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ... వారితోపాటు ఆర్మూర్ %ూవీజ% చైర్మన్ సాయిబాబా ,ఆర్మూర్ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ పవన్ పండిట్ ,ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్వయానా అందజేసిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు.



## గంజాయి సాగు చేసింది గ్రహించిన కఠిన చర్యలు తప్పవు

### ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 12** గంజాయి సాగు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ అన్నారు.పెద్ద కొడప్గల్ మండలంలో కాటేపల్లి తండాలో ఇద్దరు వ్యక్తులు తన ఇంటి వద్ద గంజాయి సాగుచేస్తూ, గంజాయి అమ్ముతున్నారని సమాచారం మేరకు రెండు ఇళ్ళలో, ఇంటి ఆవరణలో తనిఖీలు చేయగా భామన్ మధు సింగ్ తండ్రి అమర్ సింగ్ ఇంటికి పోయి చూడగా అతను పారిపోయి ఉన్నాడు. అతని ఇంటి ముందు ఆవరణలో 16 గంజాయి మొక్కలను కనుగొని వాటిని పీకి వేసి స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశారు. మరో వ్యక్తి బర్ధ వార్ రాయిలా తండ్రి భవన్యాసింగ్ ఇంటిలో తనిఖీ చేయగా 200 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇతని ఇంటి ఆవరణలో 46 గంజాయి మొక్కలను పెంచినవి కనుగొన్నాము గంజాయి మొక్కలు కనబడకుండా చుట్టూరా తడకలతో అల్లి పెట్టుకున్నారు.గంజాయి అమ్మడం గంజాయి కలిగి ఉండడం గంజాయి మొక్కలను పెంచడం గంజాయి రవాణా చేయడం ఎక్సైజ్ చట్టరీత్యా నేరం కావున వీరిద్దరి నేరస్తులపై కేసు నమోదు చేసి బర్ధ వార్ రాయిల అనే వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్ చేయగా కోర్టు జడ్జి నిజాంబాద్ జైలుకు 14 రోజులు రిమాండ్ పంపించారు. పారిపోయిన వ్యక్తి మధు సింగ్ ను త్వరలో అరెస్టు చేసి కోర్టులో రిమాండ్ చేస్తామని అని తెలియజేస్తున్నాను.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**రామారెడ్డి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో శనివారం శ్రీ ఆంజనేయస్వామి జయంతి వేడుకలో భాగంగా అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని పురవీధుల గుండా ప్రచారాన్ని కొనసాగించారు. మత సమరస్యానికి అతీతంగా గ్రామస్తులందరూ, పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, రామారెడ్డి ప్రకాండ శాఖ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.





## రాజంపేటలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి

**రాజంపేట ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తిపూర్వకంగా, ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహానికి చందనం సమర్పించి, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలను యువత శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. డాక్టర్ సిద్ధి రాములు, మాట్లాడుతూ, రాజంపేటలో హనుమాన్ జయంతి వేడుకలు ప్రతి ఏటా ఘనంగా జరుగుతాయి. హనుమంతుని కృపతో గ్రామ ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని" ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అదే విధంగా, గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా డీజే పాటలు, ఆటపాటలతో కూడిన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. వేడుకలు భక్తిపూర్వక, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.



### కాంతి హైస్కూల్లో ప్రీ ప్రైమరీ

## విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే

**ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి ఏప్రిల్ 12** పెర్కిట్లోని కాంతి హైస్కూల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంతి హై స్కూల్ వ్యవస్థాపకులు కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్య ప్రస్థానంలో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ పూర్తిచేసుకుని ప్రైమరీ ఎడ్యుకేషన్ లోకి అడిగిడుతున్న సందర్భంగా వారికి శుభాభినందనలు తెలియజేస్తూ మా పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి సంపూర్ణ అభివృద్ధియే ధ్యేయంగా మేము మా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నిర్విరామంగా కృషి చేస్తూ ఉన్నాము దీనికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులైన మీ సహకారం కూడా ఉండాలని కోరుకుంటున్నాను, డైరెక్టర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి విద్యా జీవితంలో ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీ ఎడ్యుకేషన్ లోకి ప్రవేశించడం అంటే మొదటి మెట్టు నుండి రెండో మెట్టుకు చేరుకోవడం లాంటిది కావున విద్యార్థులు క్రమశిక్షణతో ఏకాగ్రతతో చదివి ఇంకా ఉన్నత విద్యలు అభ్యసించాలని తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతగా ఉంటూ వారి విద్యా ప్రయాణంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరుకుంటున్నాను అని తెలుపడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పోసానిపేటలో హనుమాన్ జయంతి వేడుకలు

**రామారెడ్డి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని పోసానిపేట గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి ని గ్రామంలోని ప్రధాన వీధిలలో ఊరేగింపు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, మైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, బండి పోచయ్య , గాండ్ల ప్రవీణ్, పోతుల భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

### కన్నులపండుగగా హనుమాన్ శోభాయాత్ర!





**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్12(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శనివారం వీర హనుమాన్ జయంతి సందర్భంగా జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం నుంచి విశేష అభిషేక పూజలతో పాటు పంచకుండాత్మక హనుమాన్ కవచ హోవనం పూజలను యజ్ఞనలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.మండల కేంద్రంలో బజరంగ్ దళ్ గోపాల్ పెట్ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం నుంచి డీజే సప్పుళ్లతో, ఆట పాటలతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా హనుమాన్ దేవాలయం వరకు శోభ యాత్రను నిర్వహించారు. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మహిళలు హనుమాన్ భక్తులు,చిన్నారులు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత విద్యావ్యవస్థలో రావలసిన మార్పులు

### మామిళ్ల శ్రీనివాస్ ఎంఏ,బీఈడీ



**రామారెడ్డి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** విద్య ఒక దేశ భవిష్యత్తుకు బలమైన పునాది. అయితే ప్రస్తుత భారతీయ విద్యావ్యవస్థ ఇప్పటికీ బ్రిటీష్ పాలనలో రూపొందించబడిన పాత తత్వాలను ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతోంది. విద్యార్థి మేధస్సు, అభిరుచి, జీవిత నైపుణ్యాలకు బదులుగా మార్కులకు ప్రాధాన్యత ఇచ్చే ఈ విధానం ఇప్పటికీ కొనసాగుతోంది. అందువల్ల, మన దేశంలో ఉన్న విద్యావ్యవస్థ గతంలో తయారైన పాత విధానాలను అనుసరిస్తూ, నేటి మారుతున్న కాలానికి సరిపోని విధంగా కొనసాగుతోంది. కేవలం పుస్తకాలపై ఆధారపడే, మార్కుల పైనే దృష్టి పెట్టే విధానం విద్యార్థుల నిజమైన ప్రతిభను బయటపెట్టడంలో విఫలమవుతోంది. విద్య అనేది వ్యక్తి జీవితాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనం. కానీ మన దేశంలో అమలవుతున్న ప్రస్తుత విద్యావ్యవస్థ కొన్ని లోపాలతో పాటు ఆధునిక ప్రపంచ అవసరాలకు సరిపడని విధంగా ఉంది. మార్కులకే ప్రాధాన్యం, కృత్రిమ పోటీ, సృజనాత్మకతకు మార్గం లేకపోవడం వంటి అంశాలు ఈ వ్యవస్థలో కనిపిస్తున్న ప్రధాన సమస్యలు.

#### పాఠశాలల్లో విద్యార్థులకు..!

సమాచారాన్ని అర్థం చేసుకోవడం కన్నా, పాఠ్యాంశాన్ని జ్ఞాపకంలోకి తెచ్చుకొని పరీక్షల్లో రాయడమే లక్ష్యంగా ఉంటుంది. ఇది వారి లోనిష్టమైన ఆలోచనను, సమస్య పరిష్కార నైపుణ్యాలను తగ్గిస్తుంది. నేటి విద్యార్థులు గ్రేడ్‌లు సాధించడంలో దిట్టలు, కానీ జీవితాన్ని ఎదుర్కోవడంలో అసహాయులు. వారు ఆర్థిక నిర్వహణ, భావోద్వేగాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి మౌలిక జీవిత నైపుణ్యాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉంది.ప్రస్తుతం విద్యార్థులు చదువుతున్న కోర్సులు ఉద్యోగావకాశాలకు అనుకూలంగా ఉండటం లేదు. వాస్తవ ప్రపంచ అవసరాలకు అనుగుణంగా సిలబస్ రూపకల్పన చేయాలి. వృత్తి విద్య, టెక్నికల్ ట్రైనింగ్ వంటి వాటిని పదవ తరగతి నుంచే పరిచయం చేయాలి.

డిజిటల్ టెక్నాలజీ రోజు రోజుకీ పెరుగుతోంది. కానీ మన గ్రామీణ మరియు పట్టణ పాఠశాలల్లో టెక్నాలజీకి తగిన ప్రాధాన్యత లేదు. విద్యార్థులకు కంప్యూటర్ అవగాహన, కోడింగ్ పరిజ్ఞానం మొదలైనవీ చిన్న వయస్సులోనే నేర్పాలి.

విద్యార్థి ఎదుగుదలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇద్దరూ సమాన పాత్ర పోషించాలి. వారిద్దరి మధ్య సకాలంలో సమాచారం, ఫీడ్బ్యాక్ ద్వారా విద్యార్థిని సక్రమంగా మార్గనిర్దేశనం చేయవచ్చు.

పరీక్షల భారం, తల్లిదండ్రుల అంచనాలు, పోటీ వాతావరణం వల్ల విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతోంది. ప్రతి పాఠశాలలో మానసిక సలహాదారులు ఉండాలి. విద్యార్థుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి.

మన విద్యావ్యవస్థలో ఆవశ్యకమైన మార్పులు తెచ్చి, విద్యార్థులను ఒక సంపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. పుస్తకాలకే పరిమితమవకుండా, జీవితం నేర్పే విద్యవైపు మన దృష్టిని మళ్ళించాల్సిన సమయం ఇది. అంతేకాక, దేశాభివృద్ధికి తోడ్పడే పౌరులను తయారు చేయడమే విద్యా లక్ష్యం కావాలి.

#### చదువు అనేది అర్థంతో కూడినది కావాలి...!

విద్యార్థి చదువుతో పాటు ఆలోచించే శక్తి, విషయాన్ని విశ్లేషించే సామర్థ్యం కలిగి ఉండాలి.సాధారణ జీవితం గడపడానికి అవసరమైన నైపుణ్యాలు ౹ వ్యక్తిత్వ వికాసం, సంభాషణ సామర్థ్యం, ఆర్థిక శాస్త్రం, సమయ నిర్వహణ ౹ ఇవన్నీ విద్యలో భాగంగా ఉండాలి.

పరీక్షలు ఒకే రోజు నిర్వహించి, ఒకే విధంగా అందరినీ కొలవడం సరైనది కాదు. ప్రాజెక్టులు, రోజువారీ పనితీరు, టీమ్ వర్క్, ప్రజెంటేషన్ స్కిల్స్ వంటివి కూడా విద్యార్థుల అర్థనైపుణ్యాన్ని అంచనా వేయడంలో భాగం కావాలి.

ఉపాధ్యాయులు నూతన బోధనా విధానాలపై శిక్షణ పొందాలి. విద్యార్థులకు స్నేహపూర్వకంగా బోధించగలిగేలా, టెక్నాలజీని ఉపయోగించగలిగేలా ఉండాలి.ప్రపంచం వేగంగా మారుతుంది. విద్యార్థులు డిజిటల్ పరిజ్ఞానం, కంప్యూటర్లు, ఇంటర్నెట్ వంటివి తెలుసుకోవాలి. పాఠశాలల్లో స్మార్ట్ బోర్డులు, ఈ-లర్నింగ్ వనరులు అందుబాటులో ఉండాలి.

#### విద్యలో సమానత...!

ప్రతి ఒక్కరికీ సమానమైన విద్యావకాశం కలగాలి. పేదవారికి, గ్రామీణ ప్రాంతాల పిల్లలకు మంచి వసతులతో కూడిన విద్య అందించాలి.

సంక్షిప్తంగా చెప్పాలంటే, విద్య అనేది పుస్తకాల పరిమితి కాదు, జీవన పాఠాలు నేర్పే ప్రక్రియ. విద్యార్థులు మంచి పౌరులుగా, సమాజానికి ఉపయోగపడే వారిగా మారేందుకు, విద్యావ్యవస్థ సమూలంగా మారాలి. ప్రస్తుత పాఠ్యపుస్తకాలు అభ్యాసం చేసే విధానాన్ని మాత్రమే ప్రోత్సహిస్తున్నాయి. దీని బదులుగా విద్యార్థులలో ఆలోచనా శక్తి, సమస్య పరిష్కార నైపుణ్యం, సృజనాత్మకతపెంపొందించేలాప్రయోగాత్మక పద్ధతులు ఆవశ్యకం. విద్యార్థులు మార్కుల కోసం కాకుండా,జీవితాన్ని నేర్చుకోవడానికి విద్యను ఉపయోగించాలి. అందుకోసం ఆర్థిక సాక్షరత, భావోద్వేగ నియంత్రణ, సంభాషణ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు వంటి విషయాలను కూడా పాఠ్యాంశాల్లో చేర్చాలి.

#### స్థానిక సంస్కృతి, భాషలకు ప్రాధాన్యత..!

ప్రతి రాష్ట్రంలోని స్థానిక భాష, చరిత్ర, సంస్కృతిని విద్యలో భాగంగా తీసుకొచ్చితే విద్యార్థుల్లో స్వభిమానంతో పాటు సామాజిక విలువలు పెరుగుతాయి.డిజిటల్ విద్య వనరుల వినియోగం ప్రపంచం డిజిటల్ యుగంలో అడుగుపెట్టినప్పుడు, గ్రామీణ పాఠశాలల్లో కూడా ఇంటర్నెట్, స్మార్ట్ క్లాస్‌లు, ఈ-లర్నింగ్ వనరులు అందుబాటులోకి రావాలి.విద్యార్థి యొక్క సంవత్సరాంత ప్రదర్శన, ప్రాజెక్టులు, టీమ్ వర్క్ వంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలి.ప్రస్తుత విద్యావ్యవస్థను సమకాలీన అవసరాలకు అనుగుణంగా మార్చడం అత్యవసరం. యువత సృజనాత్మకంగా, సామాజికంగా బాధ్యతాయ-ుతంగా ఎదగాలంటే, విద్యావ్యవస్థ మూలంగా మారాలి. అప్పుడే మన దేశం అభివృద్ధి చెందే బలమైన బృందాన్ని తయారు చేసుకోవచ్చు.



## గొల్లపల్లిలో హనుమాన్ జయంతి

**రామారెడ్డి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** ఘనంగా వేడుకలు స్వామి వారికి చెంద్రం అలంకరణ మరియు పూల మలలతో తమలపాకు మాల అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ పెద్దలు,గ్రామ యువకులు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వామివారికి సమర్పించారు. అనంతరం స్వామి వారిని ఈ సంవత్సరం గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయు ఆరోగ్యలతో పాడి పంటలు పుష్కలంగా పండలని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువత గ్రామ భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్

### అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు


**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 12.** కామారెడ్డి మున్సిపల్ శనివారం 6వ వార్డు సరంపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.హనుమాన్ విగ్రహానికి చందనం పెట్టి అన్న ప్రసాదం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ మాట్లాడుతూ.. ఆరో వార్డులో హనుమాన్ జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా జరుగుతాయని అన్నారు. అలాగే హనుమంతుని కృపతో వార్డు ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది.



## అంబంలో అలరించిన కుస్తీ పోటీలు

**రుద్రూర్ ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి కూడా మల్లయోధులు భారీగా తరలివచ్చి వచ్చారు. కుస్తీ పోటీలలో గెలిచిన మల్లయోధులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబం గ్రామ వీడీసీ అధ్యక్షులు రేంజర్ల గంగారం, క్యాషియర్ ఆసం రాము, కార్యదర్శి గంగలి రాములు, పట్టేపు రాములు, మంత్రి గంగారం (ఎంజీఆర్), అత్కురి మహేష్, కోర్వ భూషణ్, మంత్రి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు



**రుద్రూర్ ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** మహారాష్ట్రకు చెందిన ఓ కుటుంబం రుద్రూర్ లో నివాసం ఉంటుంది. పాటిల్ విజయ, శంకర్ లు దంపతులు. వీరికి ఇద్దరు సంతానం. పెద్ద కొడుకు పాటిల్ గణేష్ (17) సం. ఇటీవలే పదవ తరగతి పరీక్షలు రాసి ఇంట్లోనే ఉంటున్నాడు. శుక్రవారం రోజు ఉదయం గణేష్ ఇంట్లో ఉన్న ద్విచక్ర వాహనంపై ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళాడు. కొడుకు కనబడకపోవడంతో ఇంటా, బయట, చుట్టుపక్కల వారికి ఫోన్ చేసి ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం రుద్రూర్ ఠాణాలో తల్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయన్న వివరాలు వెల్లడించారు. గణేష్ ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు నీలం రంగు టీ షర్టు, నలుపు రంగు షాట్ వేసుకొని ఉన్నాడని, దాదాపు నాలుగు పది అడుగుల ఎత్తు కలిగి ఉంటాడని, తెల్లని రంగు కోల ముఖం కలిగి ఉంటాడని తల్లి తెలిపింది. ఎవరికైనా ఆచూకీ లభిస్తే సమాచారం అందించాలన్నారు.



## ఆర్మూర్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా మందిరాలను దర్శించుకున్న ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ రెడ్డి

**ప్రజా జ్యోతి ఆర్మూర్ ప్రతినిధి ఏప్రిల్ 12**

1)మామిడిపల్లి హనుమాన్ మందిర్

2)కొటార్మూర్( శివాలయం) హనుమాన్ మందిర్...

3) జంబి హనుమాన్ మందిర్....

4) మీది బజార్ కాశి హనుమాన్ మందిర్...

5) లాలి గడి హనుమాన్ మందిర్...

6)సిద్దుల గుట్ట లోని హనుమాన్ మందిర్...

7)హౌసింగ్ బోర్డ్ కాలనీ హనుమాన్ మందిర్...

వివిధ మందిరాలలో శ్రీ ఆంజనేయ స్వామికి అర్చన చేసి ఆశీర్వాదం తీసుకున్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సింగ్ రావుకు పౌర జర్నలిస్ట్ (సీనియర్) పురస్కారం





ఏప్రిల్ 12 :- తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ద్వారా పౌర (సీనియర్) జర్నలిస్ట్ విభాగంలో ప్రతిష్టాత్మక అవార్డు ను సుప్రీం కోర్ట్ 48వ ప్రాధాన న్యాయ మూర్తి ఎస్. వి రమణ గారిచే అత్యున్నత పురాస్కారాన్ని విజయవాడ లోని తుమ్ముల పల్లి కలాక్షేత్రం లో బ్రాహ్మరౌతు నర్సింగ్ రావు, మణెమ్మ మానే రావు కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ శ్రీ ఆర్యా,క్షత్రియ సంఘం విజయవాడ సంఘ%శీ% బాద్యులు త్రినాథ్, సూర్య నారాయన,గంగాధర్ మధు నర్సింగ్ రావుని సన్మానించారు. అవార్డు రావడానికి ముఖ్య కారణం నిజామాబాదు జిల్లా అల్లకో%శీ%డ (బాల్కొండ ) పురాతన ఖిల్లా మరియు ప్రభుత్వ భూముల కబ్జాలపై బాల్కొండ నియోజక వర్గం లోని ప్రజా సమస్యలను అనేక కథనాలు వ్రాస్తూ "విజన్ ఆంధ్ర" దిన పత్రికల్లో ప్రచురిస్తూ న్నందున ఈ అవార్డు రావడం విశేషం. పైగా ప్రజల్లో సీనియర్ జర్నలిస్టుగా మంచి గుర్తింపు సంపాదించు కున్నారు. ఇది ఇలా ఉండగా జర్నలిస్టుల సంక్షేమ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రతి సంవత్సరం ప్రఖ్యాతిగాంచిన వారందరికీ ఉగాది పురస్కారాలను అందజేస్తుంది. ఇందులో భాగంగా 2024 - 25 సంవత్సరానికి గాను అర్హులైన పలువురు జర్నలిస్టుల పేర్లు ప్రకటించిన వారిలో తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ (పౌర)విభాగంలో అవార్డు రావడం విశేషం. నర్సింగ్ రావు కరోనా కాలంలో నెల రోజుల పాటు జాతీయ రహదారిన వెళ్లే బాటసారులకు చపాతి, అన్నం పొట్లాలు పంపిణి చేశారు. అంతే కాకుండా నర్సింగ్ రావుకు గతంలో ఐ. ఏ. ఎస్. ఎన్. సి. సి. (ఆర్మీ) ఐ. పి. ఎస్. ఉన్నత అధికారుల ద్వారా సన్మానాలు చేయడం విషశం. పలువురి హర్ష%శీ %మా విజన్ ఆంధ్ర దిన పత్రికలో పనిచేరుస్తున్న సీనియర్ జర్నలిస్ట్ బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు (బాల్కొండ) అవార్డు రావడం హార్షించ దగిందని విజన్ ఆంధ్ర దిన పత్రిక ఎడిటర్ నరేందర్, మరియు స్టేట్ కో ఆర్డినేటర్ మహేష్ కుమార్,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంయుక్త రాష్ట్రాల నేషనల్ యూత్ ప్రాజెక్ట్, యునైటెడ్ నేషన్స్ అఫ్ యూత్ ఆర్గనైజషన్, దక్షిణ ఆసియ మైత్రి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోతె రమాగౌడ్, చేర్మన్ వి. సత్యా గౌడు, ఆంధ్ర ప్రదేశ్ శ్రీ ఆర్యా,క్షత్రియ సంఘం విజయవాడ సంఘ%శీ% బాద్యులు త్రినాథ్,సూర్య నారాయన, గంగాధర్,మధు, రాష్ట్ర అధ్యక్షులు గణేష్,సంఘ బాద్యులు నాగరాజు,చెంద్ర శేఖర్, "అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్, అధ్యక్షులు బుసం సత్య నారాయణ,సంయుక్త కార్యదర్శులు డాక్టర్.పవన్ కుమార్, సంతోష్ కుమార్, బి. జె. పి. బాల్కొండ అధ్యక్షులు అంబటి నవీన్ మరియు బి. జె. వై.యం కార్యవర్గ సభ్యులు, మరియు బాల్కొండ నియోజక వర్గాల యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు రాజ్ గణేష్, బాల్కొండ లోని పలు యువజన సంఘాలు, ప్రజలు హర్ష%శీ% వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ నేను నిత్యం ఆరాధించే శ్రీ నిమిషంబ దేవి శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆశీర్వా దంతో నేను ప్రజా పక్షాన పోరాటానికి తగిన గుర్తింపును ఇచ్చిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగ నాయకులు మరియు రాష్ట్ర కమిటీ కార్యవర్గసనికి కృతజ్ఞతలు బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు కృతజ్ఞత్సలు తెలియజేసారు.

### అవార్డు రాజులకే అంకితం

నేను అల్లకొండ ఖిల్లా భూముల్ని కాపాడు కోనేదుకు చేస్తున్న న్యాయపోరాటానికి గుర్తింపు లభించినందుకు ఈ అవార్డును పూర్వపు అల్లకొండ ఖిల్లా రాజులైన "అల్లయ్య,కొండయ్య" బాల్కొండ ప్రజానికానికి అంకిత మిస్తున్నాను అనీ నర్సింగ్ రావు వివరించారు.



# విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు

## కాటిపల్లి సాయి రెడ్డి మరియు ఉత్కం శ్రీనివాస్ గౌడ్

ఈరోజు ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ పాఠశాల విద్యార్థులకు పదివేల రూపాయల విలువగల క్రీడ సామాగ్రిని మాజీ ఆలయ కమిటీ చైర్మన్ తొర్లికొండ కాటిపల్లి సాయి రెడ్డి మరియు మండల కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఉత్కం శ్రీనివాస్ గౌడ్ లు అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి మరియు గ్రామ స్పెషల్ ఆఫీసర్ మూడెడ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పాఠశాల విద్యార్థులు 36 మంది రాష్ట్ర క్రీడా పోటీలలో ఐదుగురు జాతీయ క్రీడా పోటీలలో రాణించినందుకు సంతోషిస్తున్నాము. వచ్చే విద్యా సంవత్సరం మరింత మంది విద్యార్థులను ప్రోత్సహించడానికి వేసవి శిక్షణ శిబిరం నిర్వహించుకోవడానికి క్రీడ సామాగ్రి అందజేసిన దాతలు కాటిపల్లి సాయి రెడ్డి మరియు ఉత్కం శ్రీనివాస్ గౌడ్ లను అభినందించారు. గ్రామ పెద్దలు, గ్రామ యువకులు మరియు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలను విద్యార్థుల సంఖ్యను పెంచుతామన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా క్రీడా సామాగ్రి దాతలు కాటిపల్లి సాయి రెడ్డి మరియు ఉత్కం శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ పాఠశాల క్రీడాకారులు రాష్ట్ర జాతీయ పోటీలలో రాణించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. మా వంతు సహాయ సహకారంగా ఈ యొక్క క్రీడా సామాగ్రిని అందజేస్తున్నము భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సొసైటీ చైర్మన్ కాటిపల్లి నర్సారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్మ గంగారెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్ల గంగారెడ్డి, రాజేష్ గౌడ్, రాజేష్ ఖన్నా, సన్ యాదవ్ మహేష్, యాదవ్, ఉప్పు ప్రసాద్, రణధీర్ గౌడ్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.